జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, మే 18, 2024 పేజీలు : 07



## అమ్మాయిలు అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఒక అమ్మాయిని చదివించడం వల్ల ఒక కుటుంబం బాగుపడుతుంది
- ఇంటిలో అన్ని అంశాలలో సైతం ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలి
- ఎన్టిపిసి కాకతీయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –17: అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్.టి.పి.సి లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మిగతా 2లో..



## పాఠశాలల్లో మౌళిక వసతుల పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి
- 20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి
- ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మే –17: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మిగతా 2లో..

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను సత్వరమే పూర్తి చేయాలి

- స్కూల్ యూనిఫార్మ్స్, బుక్స్ పాఠశాలల ప్రారంభానికి ముందే అందించాలి
- ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కారంపై దృష్టి సారించాలి
- ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి
- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

రాజన్న సిరిసిల్ల, మే 17, (ప్రజా జ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, ధాన్యం కొనుగోల్లు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 20 రోజుల్లోగా పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్లు ఫస్ట్ ప్రియారిటిగా తీసుకొని వర్క్స్ పూర్తి చేయించాలని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభానికి మిగతా 6లో..



## ఇద్దరు అన్నదమ్ముళ్ల దారుణ హత్య

స్పాట్‌లో ఒకరు, చికిత్స పొందుతూ మరొకరి మృతి





- జిల్లాలో సంచలనం రేపిన హత్య ఘటన
- హత్యకు భూ వివాదమే కారణమా..?
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

జగిత్యాల ప్రతినిధి, మే 17 (ప్రజాజ్యోతి) : భూమి ఆస్తి తగాదాల నేపథ్యంలో ఓ కుటుంబంపై గురువారం అర్ధరాత్రి సమయంలో కొందరు వ్యక్తులు దాడి చేసి అన్నదమ్ములిద్దరిని దారుణంగా హత మార్చారు. ఈ దుర్ఘటనలో దీటి శ్రీనివాస్ (35) స్పాట్ లోనే మృతి చెందగా మ హేష్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతు మృతి చెందాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపురం గ్రామంలో మిగతా 2లో..

## స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి కావాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల తనిఖీ

2లో..



## వర్షంతో రైతులే పరేషాన్



- జిల్లాలో ఈదురు గాలులు, వడగండ్లు.. ఉరుములు.. మెరుపులు.. పిడుగుపాట్లు
- వరి, మామిడి, మొక్కజొన్నకు అపార నష్టం
- కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో తడిసిన ధాన్యం
- మరో మూడ్రోజులు వర్షా లు: వాతావరణ శాఖ

2లో..

# పాఠశాలల్లో మౌళిక వసతుల పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్ఫాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని, త్వరితగతిన డెలివరీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ గంప రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్షంతో రైతుల పరేషాన్

జగిత్యాల ప్రతినిధి, మే 17 (ప్రజాజ్యోతి) : కాలం కాని కాలంలో మాయదారి వానలు రైతుల పుట్టి ముంచాయి. వర్షం దెబ్బకు చెలకల్లోని మొక్కజొన్న నేలకొరిగాయి. ఇటీవల కోతల కోసి ఆరబెడుతున్న వరి పంట వర్షానికి తడిచిపోయింది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయిపోయింది. కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోసిన ధాన్యం కూడా వాన ఉధృతికి కొట్టుకుపోయింది. తిరిగి ఆరబెట్టే అవకాశం లేని పరిస్థితిని సృష్టించింది. జిల్లాలో కోతకొచ్చిన మామిడికాయలు ఈదురు గాలులు, వడగండ్ల దెబ్బకు రాలిపోయాయి. రానున్న మూడ్రోజులూ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. గత రెండు రోజులుగా జిల్లాలోని పలుచోట్ల ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. పలు మండలాల్లో వరి పొలాలు నేలవాలాయి. ధాన్యం తడిసిపోయింది. మామిడికాయలు నేలరాలాయి.

**కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో తడిసిన ధాన్యం**

యాసంగి పంట చేతికి వచ్చిన నేపథ్యంలో ఇటీవల రైతులు కోతలు కోసి ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలు, కల్లాలకు తరలించారు. వైపు కొనుగోలులో ఆలస్యం జరుగుతుండగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. ఈదురుగాలుల ప్రభావం, వర్షం కారణంగా రైతులు నిండా మునిగినట్లు అయింది. వర్షాలు వస్తున్న సమయంలో ధాన్యంపై కప్పుకోవడానికి అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా తడిచిపోయింది. భారీ వర్షం ధాటికి ధాన్యం నీళ్లలో కొట్టుకుపోయింది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలంటే ఓ వైపు ఎండ లేకపోవడంతో రైతు నానా తంటాలు పడ్డారు. పలు గ్రామాల్లో ఈదురు గాలుల దాటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. మరి కొన్ని ప్రాంతాల్లో రేకులు ఎగిరిపోయి జనాలు ఇబ్బందులు పడ్డారు. కొన్ని గ్రామాల్లో ఈదురు గాలులకు చెట్లు సైతం నేలకొరిగాయి.

**రాయికల్ మండలంలో...**

రాయికల్ : రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో తడిచిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల నిరసన తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అకాల వర్షంతో తమకు సంబంధించిన ధాన్యం పూర్తిగా తడిచిపోయిందని, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొలువలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకాల వర్షం కారణంగా ధాన్యం తడిచిపోకుండా తమకు టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైతాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా
# పనులు పూర్తి కావాలి

రాజన్న సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): వేసవి సెలవులు ముగిసి స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, అల్మాస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, వీర్నపల్లి మండలం కంచర్ల మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గర్జనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ టీఎస్ఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథన్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు అభివృద్ధి చెందేందుకు
# తోడ్పాటు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఎన్టిపిసి సంస్థ రామగుండంలో ప్లాంట్ ఏర్పాటుచేయడానికి భూ సేకరణ అంశంలో తన నాన్న గారు సైతం విధులు నిర్వహించారని తెలుపుతూ ఎన్టిపిసి సంస్థతో తనకు ఉన్న అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అభివృద్ధి కొలమానాలలో ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం చేరడం కీలకంగా భావిస్తారని, దీన్ని నిజం చేయడంలో ఎన్టిపిసి సంస్థ, ఉద్యోగులు, సిబ్బంది చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయిల సాధికారత కోసం కృషి చేయడం వల్ల సమాజం గొప్ప మార్పులు వచ్చి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఒక కుటుంబంలో ఒక అమ్మాయిని గొప్ప చదువులు చదివించడం వల్ల ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. తమ కుటుంబంలో అమ్మమ్మ ఆ కాలంలో చిన్నతనంలో చదువు ప్రాముఖ్యత గుర్తించి లా కోర్సు పూర్తి చేసిందని, మా అమ్మ చదివించిందని, ఆమె కారణంగా మా కుటుంబమంతా బాగుపడిందని అన్నారు. మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు వృద్ధిలోకి రావాలని, మన సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు బయటకు రాకుండా, వర్క్ ఫోర్స్ లో భాగం కాకుండా మనం అభివృద్ధి చెందడం సాధ్యం కాదని కలెక్టర్ పేర్కొన్నారు. మనం సాధికారత సాధించాలంటే ముందుగా ఆర్థిక సాధికారత సాధించాలని, మన ఇంటి వద్ద ఉన్న పిల్లలకు లింగ భేదం లేకుండా ఆర్థికపరమైన అంశాలను చిన్న తనం నుంచే నేర్పాలని, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడులు తదితర అంశాలపై అమ్మాయిలకు సైతం అవగాహన కల్పించాలని, మనం బ్యాంకు వెళ్లేటప్పుడు మన ఇంటి అమ్మాయిలను తప్పనిసరిగా మనతో పాటు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో మనం అన్ని అంశాలలో అబ్బాయి లను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగవారితో సమానంగా వారికి క్రీడలు, సైన్యం, మొదలగు రంగాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిలో ఆహారపు అలవాట్లలో సైతం ఎటువంటి భేదం చూపించవద్దని కలెక్టర్ సూచించారు. విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ, గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ (జెమ్) వర్క్ షాప్ ను 2018 లో సిఎండి ఎన్టిపిసి దివ్యాంచల్ లో ప్రారంభించారని, దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 7400 మంది బాలికలకు జెమ్ కార్యక్రమం క్రింద శిక్షణ అందించామని అన్నారు. 2019 లో రామగుండం ఎన్టిపిసి మొదటి సారి జెమ్ వర్క్ షాప్ నిర్వహించిందని తెలిపారు. జెమ్ కార్యక్రమం క్రింద యువ బాలికలు తమ లక్ష్యాలను చేరుకునేలా ఎన్టిపిసి సహకారం అందిస్తుందని, రామగుండంలో దాదాపు 360 బాలికలు జెమ్ కార్యక్రమం క్రింద శిక్షణ పొందారని, ప్రస్తుత సంవత్సరం 120 మంది ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలను ఎంపిక చేసి వారికి యోగా, ఇంగ్లీష్, మ్యాథ్స్, కరాటే మొదలగు శిక్షణ అందించామని అన్నారు. అనంతరం జెమ్ కార్యక్రమంలో శిక్షణ పొందిన బాలికలకు మెమెంటో, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు కార్యక్రమంలో బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు అన్నదమ్ముళ్ళ
# దారుణ హత్య







(మొదటిపేజీ తరువాయి)

గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన ధీటి శ్రీనివాస్ (35), అతని తమ్ముడు మహేష్ పై రాడ్, పైప్ లతో గురువారం అర్ధరాత్రి ముసుగుతో వచ్చిన ఐదుగురు దుండగులు దాడి చేయగా దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మహేష్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం అతడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అయితే ఈ హత్య వెనుక భూవివాదమే కారణమని గ్రామస్తులు చెబుతున్నారు. దాడిలో మృతి చెందిన శ్రీనివాస్ మహేష్ ఇంటి పక్కనే ఉన్న ఇల్లు, దారి విషయమై గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీని విషయమై కోర్టులో కేసు కూడా నడుస్తోంది. అయినా ప్రత్యర్థి వర్గం వారు ఘటన జరగడానికి మూడు గంటల ముందు మృతుల ఇంటికి వచ్చి గొడవ పడ్డారని, గొడవ కొంతసేపటికి సద్దుమణిగింది. అయితే మళ్ళీ అర్ధరాత్రి సమయంలో ముసుగుతో ఐదుగురు అగంతకులు ముసుగులు వేసుకుని వచ్చి రాడ్లు, పైప్ లతో వారి ఇంటి పై దాడి చేసి శ్రీనివాస్, మహేష్ లను దారుణంగా కొట్టి చంపారని గ్రామస్థులు తెలిపారు. భూమి ఆస్తి తగాదాల నేపథ్యంలో జరుగుతున్న గొడవలు హత్యకు దారి తీసినట్లు భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ధర్మపురి సీఐ రామ్ నరసింహ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు నిందితులపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహా రెడ్డి తెలిపారు. కాగా ఇద్దరు అన్నదమ్ముల హత్య సంఘటన జిల్లాలో సంచలనం రేపింది.

## వర్షపు నీటిని తొలగించిన మున్సిపల్ అధికారులు



మెట్ పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో గురువారం రాత్రి భారీ వర్షం కురియడం చేత శుక్రవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో రోడ్లపై వర్షం నీరు చేరినందున అట్టి వర్షం నీటిని జెసిపి సహాయంతో కచ్చనాల తీయించి మురికి కాలువలోకి పంపడం జరిగింది. ఇందులో భాగంగా మెయిల్ డ్రైనేజీ లో జెసిబి ద్వారా మురికి కాలువలు శుభ్రం చేయించడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, నిజాం, నరసయ్యలతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎంపీపీ భీమేశ్వరి



మెట్ పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి ) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం ఎంపీపీ జాజాల భీమేశ్వరి శుక్రవారం పరిశీలించారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని సిబ్బందిని కోరారు.ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు ఎవరు అధైర్యపడవద్దు

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 17: అకాల వర్షానికి నష్టపోయిన రైతన్నలు ఎవరు అధైర్య పడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం ఉదయాన్నే ఓదెల మండలం, కొలనూరు గ్రామంలోనీ ఐకేపీ, పిఎసిఎస్ సెంటర్లను సందర్శించి గురువారం కురిసిన వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వడ్లను కొనుగోలు చేయాలని, లారీల కొరత లేకుండా చూడాలని, వడ్లు మ్యాచర్ చూసి ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు, రైతులు ఎవరు అధైర్యపడవద్దనీ, రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 7లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -17: జూన్ 7 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో (70) సీట్లు, 5వ, తరగతి ( రెసిడెన్షియల్) లో (73) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 7 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లాటరీ పద్ధతిన, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రూమ్ నెం.232 లో లభిస్తుందని, దరఖాస్తులను తగు ధృవీకరణ పత్రాలతో కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డ్, జనన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ పత్రాలతో జూన్ 7 సాయంత్రం 5 గంటల



లోపు కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 11న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని, 2018 జూన్ 1వ తేది నుండి 2019 మే 31 తేది మధ్య జన్మించినవారు వారు మాత్రమే అర్హులు అని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9010136407, 9908261045 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అంటూ చిన్నారులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**
**చిన్నతనం నుండి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి**
**సమ్మర్ క్యాంపులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి**
**అమర్ నగర్ సమ్మర్ క్యాంప్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -17: విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం





చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమ్మర్ క్యాంపులోని విద్యార్థులతో ముచ్చటిస్తూ పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. డాక్టర్ అవుతానని ఒకరు, పెయింటింగ్ ఆర్టిస్టు అవుతా అని ఒకరు, సైన్యంలో చేరుతానని మరోకరు, టీచర్ అవుతానని కొందరు, ఎయిరోనాటికల్ ఇంజనీర్ అవుతానని మరో విద్యార్థి తమ లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న



లక్ష్యాలను సాధించేందుకు మనం అనుసరించాల్సిన వ్యూహాలను తెలుసుకోవాలని, దానికి అనుగుణంగా మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సైన్యంలో చేరాలంటే శారీరకంగా సైతం మనం బాగా దృఢంగా తయారు కావాలని, అదే విధంగా పెయింటింగ్ ఆర్టిస్టు గా ఎదగాలంటే ఇంటి నుంచి వచ్చే ఒత్తిడులను తట్టుకుంటూ దృఢంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవా లని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచే ఇంటి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, మంచి పౌష్టికాహారాన్ని మాత్రమే తీసుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృఢత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ -3 ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సమ్మర్ క్యాంప్ లోని పిల్లలు వారు వేసిన పెయింటింగ్ లను కలెక్టర్ కు చూపించి, వాటిపై కలెక్టర్ ఆటోగ్రాఫ్ చేయించుకున్నారు. అనంతరం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర వసతులు ఉండేలా పర్యవేక్షించాలని రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సమ్మర్ క్యాంప్ వాలంటీర్ మితేష్ సింగ్, సమ్మర్ క్యాంప్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని

# తహసీల్దార్ కు వినతి పత్రం

మెట్ పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి మండల కార్యాలయంలో శుక్రవారం రామచంద్రంపేట గ్రామంలో రేషన్ షాప్ దుకాణంను ఏర్పాటు చేయాలని రామచంద్రంపేట వాసులు మెట్ పల్లి తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు.మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి ఆధ్వర్యంలో మెట్ పల్లి మండలం వెల్లల్ల అనుబంధ గ్రామం రాంచంద్రంపేటలో గ్రామ వాసులకు రేషన్ షాప్ గ్రామంలో లేక ఇబ్బందిగా ఉందని వృద్ధులకు మహిళలకు, గ్రామ ప్రజలకు, వెల్లల్ల గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరము నుండి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామస్తుల ఇబ్బందులను అర్థం చేసుకొని తహసీల్దార్ తక్షణమే నూతనంగా రేషన్ దుకాణంను ఏర్పాటు చేయాలని గ్రామ యూత్ యువకులు కోరారు.ఈ కార్యక్రమంలో మునుగురి రాజశేఖర్ , రెబ్బాస్ రంజిత్, లింగంపల్లి అనిల్, బాణాల గణేష్, అనిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



### ఎంపీగా గోమాస విజయం సాధిస్తే మాదిగ నేతకాని

# కులస్తులు ఒకటైనట్లే.. ఓడితే ఒకటి కానట్లే

**శ్రీనివాస్ ఎంపీగా విజయం సాధించునో లేదో వేచి చూడాల్సిందే**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 16 పెద్దపల్లి ఎంపీ ఎన్నిక కులాల జనాభా ఓట్లతో ముడి పడినట్లు తెలుస్తోంది ఇందులో ప్రధానంగా మాదిగ కులస్తులు లేని ఊరంటు లేదు అని చెప్పవచ్చు పెద్దపల్లి పార్లమెంట్లో ఏడు నియోజకవర్గాలు ఉండగా వీరి ఓట్లు సుమారుగా రెండు లక్షల ఇరవై వేలు ఓటర్లు ఉన్నారు అయినప్పటికీ ఒక్కసారి కూడా మా మాదిగ కులానికి ఎంపీ టికెట్ ఇవ్వలేదని ఈసారి కాంగ్రెస్ పార్టీ నుండి ఇవ్వాలని మాదిగ కులస్తులు పట్టుపట్టారు అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీగా గడ్డం వంశీకృష్ణకు ఎంపీ టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ అభ్యర్థిని మార్చాలని ఆందోళనలు సైతం చేపట్టారు నేతకాని కులస్తులు పార్లమెంటు పరిధిలో సుమారుగా రెండు లక్షల 80 వేల పైగా ఓట్లున్న నేతకాని కులానికి చెందిన భూమాస శ్రీనివాస్ కు బిజెపి టిక్కెట్ కేటాయించడంతో మాదిగ నేతకాని కులస్తులు ఒక్కటై వంశీని ఓడ కొట్టేందుకు ఒక్కటయ్యారు గోమాత శ్రీనివాస్ విజయం సాధిస్తే మాదిగ నేతకాని కులస్తు లు ఐక్యతతో ఉన్నట్లు అయితే రెండు కులాలు ఐక్యతను విస్మరించినట్లే గోమాస శ్రీనివాస్ గెలుపు ఓటములను బట్టి తెలుస్తుంది మరి గుమాస శ్రీనివాసు విజయం సాధించును ఓటమిపాలవు నో వేచి చూడాల్సిందే.



## త్వరితగతిన ధాన్యం తరలించాలి

**కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

రుద్రంగి మే 17, ప్రజా జ్యోతి: కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని మానాల, సమీపంలోని తండాల వద్ద ఉన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం తడిసిన ధాన్యాన్ని, రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే రుద్రంగి మండలకేంద్రంలోని రైస్ మిల్లు, వేములవాడ మండలం మర్రిపల్లి మిల్లులో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న బడిబాట



కథలాపూర్, మే 17(ప్రజాజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్, అంబారీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, కిషన్ రావు శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటిం టి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, బడిలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, ధరందీప్, ఏడుకొండలు, వెంకటస్వామి, శశిధర్, నజీర్, రాజేష్, లక్ష్మి, స్వప్న, భారతి, ధనలక్ష్మి, చంద్రమౌళి, సీఆర్పిలు రాజేందర్, గణేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీఎస్పీ నాయకుడు మృతి

రాజన్న సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): గంభీరావుపేట, నర్మాల గ్రామానికి చెందిన కర్రోళ్ళ రాజు గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మృతుడు పని నిమిత్తం గొల్లపల్లి కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కోరుట్ల పేట మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పొలం లోకి దూసుకెళ్లింది. కర్రోళ్ల రాజు ప్రమాదంలో అక్కడిక్కడే మరణించాడు. అటుగా వెళ్తున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు వైష్ణవి ఉన్నారు.



# రక్త పోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చు

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**
**కలెక్టరేట్ జిల్లా కార్యాలయాల ఉద్యోగులకు బి.పి. స్క్రీనింగ్ క్యాంపు నిర్వహణ**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –17: రక్త పోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా యూపీహెచ్ సి పెద్దపల్లి నుండి కమాన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె . ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ రక్తపోటు దినోత్సవంను ప్రతి సంవత్సరం 17 మే రోజు జరుపుకుంటామని, మొదటి సారిగా ఈ ప్రపంచ రక్తపోటు దినోత్సవమును 17 మే 2005 నాడు నిర్వహించుకున్నామని అన్నారు. 30 సంవత్సరాల వయస్సు దాటిన వాళ్లు అందరు రక్తపోటు పరీక్షలను క్రమంగా చేయించుకోవాలని, రక్తపోటు నిర్ధారణ అయినా వారికీ ఎన్.సి.డి కార్యక్రమంలో భాగంగా ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తుందని, ఒకసారి రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయితే జీవితాంతం ఈ మందులను వాడుతూ రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని అన్నారు. "మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి – నియంత్రించండి , ఎక్కువ కాలం జీవించండి." అనే థీమ్ తో రక్తపోటు దినోత్సవం నిర్వహిస్తున్నామని, రక్తపోటును నియంత్రించుకోవడం ద్వారా గుండెపోటుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ రోజు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కార్యాలయాల ఉద్యోగులందరికీ బి.పి. స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించి బి.పి. నిర్ధారణ అయినా వారికి మందులు అందించామని అన్నారు. బీపీ నిర్ధారణ కార్యక్రమాలు 25 జూన్ 2024 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో బి.పి. స్క్రీనింగ్ క్యాంపులు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మే 24 నుంచి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**16 సెంటర్ లలో 5510 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –17: జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2–30 గంటల నుండి సాయంత్రం 5–30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 3196 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2314 మొత్తం 5510 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, డీఈ టిఎస్ఎన్పిడిసిఎల్ రవి, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**రైతులు ఎవరు అధైర్య పడవద్దు**
**ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి**

వేములవాడ, మే 17, (ప్రజాజ్యోతి): రైతులు ఎవరు అధైర్య పడవద్దని, చివరి గింజ మనకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం అనుపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కొనసాగుతుందని అన్నారు.. ఇప్పటికే ఫ్యాక్స్ పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు.. ఇప్పటివరకు సుమారుగా 25 లారీలపైనే ధాన్యం బస్తాలు వెళ్లాయని తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని రైతులెవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు. ప్రతిపక్షాలు కొనుగోలు విషయాల్లో రాజకీయాలు చేస్తున్నారని అవసర రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. డిసిఓ బుద్ధ నాయక్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, ప్రతి గింజ కొంటామన్నారు.



# ఐటిఐ లో ప్రవేశాలకు దరఖాస్తులు

**ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ ఏ. నర్సింహ్మాచారి**




పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మే 17: పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఆగష్టు 2024–25 వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో, బోనఫైడ్, కాస్ట్, ఆధార్, తీసి, ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్ నందు దరఖాస్తులు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ /కన్వీనర్ ఏ. నర్సింహ్మాచారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి దరఖాస్తులు ఈ నెల 16-05-2024 నుండి 10-06-2024 వరకు iti.telangana.gov.in website నందు ఆన్ లైన్ లో వెరిఫికేషన్ ఫీజు Rs.100 /- చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 01-08-2024 నాటికి 14 సం.ల వయసు పూర్తి అయినవారు అర్హులనీ, అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ , ఈ–మెయిల్ ఐడి ఉపయోగించగలరనీ,. అప్లై చేసినపుడు ఉపయోగించినటువంటి ఫోన్ నెంబర్ , ఈ–మెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యేవరకు మార్చకూడదనీ,. మార్చినచో అడ్మిషన్ కౌన్సిల్ అయ్యే అవకాశం ఉందనీ. రిజిస్ట్రే షన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోగలరలని తెలిపారు.



## 26వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

**కాంగ్రెస్ వార్డు ఇంచార్జి రెడ్డిమల్ల భాను మున్సిపల్ కమిషనర్ కు వినతి**

సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రెడ్డిమల్ల భాను మున్సిపల్ కమిషనర్ లావణ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ లావణ్య అతి త్వరలో వార్డు సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

## గాయాల పాలైన ఉపాధి హామీ కూలిని పరామర్శించిన ఎంపీడీవో



కాల్వ శ్రీరాంపూర్ (ప్రజా జ్యోతి) మే 17 కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీకి చెందిన గూడెం శారద శుక్రవారం రోజున ఉపాధి హామీ కూలి పని చేస్తుండగా ఎడమ చేతికి గడ్డపార తగిలి తీవ్ర గాయం అయింది గాయం అయిన బాధితురాలిని ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి పరామర్శించారు వైద్యం కొరకు డబ్బులు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఎంపీడీవో వెంట సెక్రటరీ కె సంతోష్ రెడ్డి మేటి లక్ష్మి తదితరులు ఉన్నారు

## స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ని సందర్శించిన డిఆర్‌డిఓ అధికారి



జమ్మికుంట, మే 17 (ప్రజా జ్యోతి ): 2024-25 విద్యా సంవత్సరానికి ఇల్లందకుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు అందించుటకు ఏర్పాటు చేసిన స్టిచ్చింగ్ సెంటర్ లని కరీంనగర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ సందర్శించారు.. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ శ్రీధర్ మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలో మొత్తం ఇల్లందకుంట, మల్యాల, సిరిసేడు గ్రామాలలో మొత్తం మూడు సెంటర్లు ఏర్పాటు చేసి,ప్రతి సెంటర్ కి సుమారు 10మంది మహిళలకు ఉపాధి అందిస్తున్నట్లు తెలిపారు. సిరిసేడు మాల్యాల సెంటర్ లు కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు..మూడు స్టిచ్చింగ్ సెంటర్ ల నుండి యూనిఫామ్స్ ఇల్లందకుంట మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అందించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ప్రవీణ్,ఏ పి ఎం రమాదేవి,సిసియస్ లు సుమలత, జనార్దన్,రమేష్, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### పదేళ్ల పాలనలో రైతు సంక్షేమాన్ని పట్టించుకోని

# బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటు

**టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి**

మెట్ పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి) : పదేళ్ల పాలనలో ఏనాడూ రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు విషయంలో ధర్నాలు చేయడం సిగ్గుచేటని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి , లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విమర్శించారు . మెట్ పల్లిలో శుక్రవారం విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోనుందని భావించి ఉనికి కోసమే ఆ పార్టీ నేతలు వరి ధాన్యం కొనుగోళ్ల పేరుతో ధర్నాలు అంటూ డ్రామాలాడుతున్నారనీ ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తూ ప్రాణాలు కోల్పోయినప్పటికీ కెసిఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గత పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వం రైతులతో ఎలా ప్రవర్తించిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు . ఖమ్మం మిర్చి రైతులకు బేడీలు వేసి గజ దొంగల్లా రోడ్డుపై కొట్టుకుంటూ తీసుకెళ్లింది కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ సర్కారు కాదా? అని ప్రశ్నించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఎప్పుడైనా, ఎక్కడైనా పరామర్శించి నష్ట పరిహారం చెల్లించిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. వరి పంట వేస్తే ఉరే అని ప్రకటించిన కెసిఆర్ ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవి పోయాక రైతులపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరి ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో ప్రతి క్వింటాలుకు 6 నుంచి 10 కిలోల వరకు తీసేసి రైతులను నష్టపరుస్తూ రైస్ మిల్లర్లకు లబ్ది చేకూర్చి కమీషన్లకు లాలూచీ పడి రైతన్నలను ఆర్థిక దోపిడికీ గురి చేసిందని శేర్ నర్సారెడ్డి



దుయ్యబట్టారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యానికి కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో ఆగస్టు 15వ తేదీలోగా 2లక్షల రుపాయల వరకు రైతు రుణ మాఫీని చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్త శుద్ధితో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోందనీ, వచ్చే వర్షాకాలం సీజన్ నుంచి వరి ధాన్యానికి 500రుపాయల బోనస్ ను ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉందనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు .

# పోలీసు శాఖకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన








సిరిసిల్ల టౌన్ మే 17(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు 17 వ బెటాలియన్ నందు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా పోలీస్ శాఖకు సంబంధించిన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పోలీస్ శాఖలో ఉపయోగించే ఆయుధాలు మొదలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.విద్యార్థులు, యువతను క్రీడల వైపు ప్రోత్సాహించేందుకు,చేడు మార్గాల వైపు దారిమల్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట్, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ప్రత్యేక చొరవతో నెల రోజుల పాటుగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,అందులో భా గంగా శుక్రవారం పట్టణ పరిధిలోని సార్థపూర్ నందు గల 17 వ బెటాలియన్ నందు శిక్షణ శిబిరంలో ఉన్న విద్యార్థులకు పోలీస్ విధులు,పోలీసులు ఉపయోగిస్తున టెక్నాలజీ, ఆయుధలు,పోలీస్ సిబ్బంది తీసుకొనే శిక్షణ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ వేసవి శిక్షణ లో భాగంగా పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై,ఆయుధాలపై అవగాహన కల్పించినందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

గోదావరిఖని, మే 17 (ప్రజా జ్యోతి) గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్థానిక మార్కండేయ కాలనీ రాజేష్ టాకీస్ సమీపంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్ జమ్ జెమ్స్ అండ్ జ్యూలరీ ముబీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ముస్లిం సోదరులు మజ్జిగ ,పండ్ల రసాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన గురుపూజ మహోత్సవంలో పారిశ్రామిక ప్రాంత ముస్లిం సోదరులు సంఘీభావంగా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం ఆన్నారు. హిందూముస్లింలు వేరువేరు కాదని చెబుతూ



మజ్జిగ, పండ్ల రసం పంపిణీ చేయడం ఆనంద దాయకమన్నారు.జమ్ జమ్ జెమ్స్ అండ్ జ్యువలర్స్ ముబీన్ మాట్లాడుతూ 331 సంవత్సరాల క్రితమే సిద్ధప్ప ను తన శిష్యునిగా చేసుకుని కులాలు మతాలు వేరు కాదని మనుషులందరూ ఒకటేనని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆనాడే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ముబీన్ ,నాజీముద్దీన్, అబీడ్,సీరాజ్, సర్వార్,జాహిద్ బెయిగ్, రీయాజ్,సయిఫ్,ఫుర్ఖాన్,సను,ఖాజా ఆక్రమ్ పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో నూతన కోర్సు ప్రారంభం

**కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి**

జమ్మికుంట,మే17 (ప్రజా జ్యోతి ): హుజురాబాద్ డివిజన్ స్థాయి లో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నటువంటి శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల లో ఈ విద్యా సంవత్సరం నుండి కొత్తగా బీబీఏ - బాచిలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్స్ ను ప్రారంభిస్తునామామని



కళాశాల కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ల సైన్స్, కామర్స్, ఆర్ట్స్ కోర్సు లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరు ఈ కోర్సు లో చేరడానికి అర్హులని తెలిపారు..విద్యార్థులు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని బీబీఏ కోర్సు లో అడ్మిషన్స్ పొందాలని తెలిపారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు ఘనంగా సన్మానం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు

జమ్మికుంట, మే17( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండల ఐ జే యూ ప్రెస్ క్లబ్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు జక్కే బాలరాజు గౌడ్ ని, ప్రధాన కార్యదర్శి ఇంగిలే ప్రభాకర్ ని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంగిలే రామారావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రానున్న రోజులలో మరెన్నో పదవులు అధిరోహించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అలాగే జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, గొడిశాల పరమేష్, ఉప్పుల అమరేందర్ రెడ్డి, ఎండి సలీం, విజయ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను సత్వరమే పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ముందే విద్యుత్, తాగునీరు సరఫరా, కలరింగ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు కంప్లీట్ చేయాలని సూచించారు. పాఠశాలలన్నీ న్యూ లుక్ తో కనపడేలా వర్క్స్ పూర్తి చేయించాలని స్పష్టం చేశారు. పనులన్నీ నాణ్యతతో ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ త్వరగా అందించా లని పేర్కొన్నారు. ఈ మేరకు యూనిఫామ్ మెజర్మెంట్లు, స్టిచ్చింగ్ తొందరగా పూర్తి చేయించి విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ విషయంలో కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే టెక్స్ట్ బుక్స్ పాఠశాలల ప్రారంభానికి ముందే 100% అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అరేంజ్మెంట్స్ చేసుకోవాలని సూచించారు. స్కూల్ యూనిఫార్మ్స్, టెక్స్ట్ బుక్స్ అందించే విషయంలో జాప్యం జరగవద్దని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ పూర్తి అయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగు తుందని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ధరణికి సంబంధించిన దరఖాస్తులను సైతం పరిష్కరించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోల్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగ కుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. తేమ శాతం వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి బ్యాగింగ్ చేయాలని సూచించారు. వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లు కిరికిరి పెట్టకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని చెప్పారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సీఎంఆర్ లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై జిఎం రజనీకాంత్, ఇన్చార్జి డి సి ఎస్ ఓ సురేష్ రెడ్డి, డి ఆర్డీఓ శ్రీధర్, డీఈవో జనార్దన్ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా సమావేశం



ముస్తాబాద్ మీ 17(ప్రజాజ్యోతి) : హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల ప్రభుత్వ పాలనలో ఆరు గ్యారెంటీలు అమలుపై ప్రజలకు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్,బిజెపిలు ప్రభుత్వంపై చేసే అబద్ధపు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని,పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సోషల్ మీడియాలో ప్రజలకు మరింత చేరువగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్,ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ పాల్గొన్నారు.సమావేశం నిర్వాహనకు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు సోషల్ మీడియా వారియర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పూర్తి చేయాలి

- **జూన్ 10లోపు పాఠశాలలో కనీస సదుపాయాలు పూర్తి చేయాలి**
- **20 రోజుల వ్యవధిలో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి**
- **ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**
- **నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి**
- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**






జగిత్యాల ప్రతినిధి, మే 17 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ తో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సంధర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు.

**మౌళిక వసతుల కల్పన పూర్తి చేయాలి**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పునః ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారంలు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

**పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి**

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసీల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు.

**నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.

**పనులను సకాలంలో పూర్తి చేయాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులతో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక జత యూనిఫాం పాఠశాలలు ప్రారంభం నాటికి సిద్దంగా ఉంచాలని అన్నారు. అలాగే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని అన్నారు. ధాన్యం సేకరణలో భాగంగా తడిచిన ధాన్యం ఉండకుండా ఎప్పటి కప్పుడు తరలించాలని అన్నారు. ధరణీ పోర్టల్ లో పెండింగ్ లో గల తహశీల్దార్, ఆర్డీఓ, అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిల్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో పెండింగులో ఉన్న దరఖాస్తులను సంభందిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకొని, ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు దివాకర, పి. రాంబాబు, ఆర్డీఓలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, డీఆర్డీఓ సంపత్ రావు, డీఈఓ జగన్మోహన్ రెడ్డి, డీసీఎస్ఓ వెంకటేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతిరామ్, ఈఈలు రహమాన్, నారాయణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా విత్తనాల విక్రయం చేపట్టాలి

- ***జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్***
- ***విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలి***
- ***బీటీ 3 ప్రత్తి రకం విత్తనాలు చట్టబద్ధత లేదు, వీటిని విక్రయించడం నిషేధం***
- ***నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు చేపడతాం***
- ***నకిలీ విత్తనాల అరికట్టేందుకు జిల్లా స్థాయి టాస్కోఫోర్స్ కమిటీ ఏర్పాటు***
- ***ప్రతి వారం స్టాక్ వివరాలు పరిశీలిస్తూ కొరత రాకుండా చర్యలు***
- ***విత్తన, ఎరువుల డీలర్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్***

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 17: జిల్లాలో పారదర్శకంగా విత్తనాల విక్రయం ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత విత్తన, ఎరువుల డీలర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే వానాకాలం విత్తన విక్రయ ప్రక్రియ, నకిలీ విత్తనాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లాలోని విత్తన డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విత్తనాల లేబుల్స్, కలర్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు అమ్మాలని, గ్రామంలో విత్తనాలు విక్రయిస్తే నేరమని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గడువు ముగిసిన విత్తనాల బ్యాగులను పూర్తి స్థాయిలో స్టాక్ నుంచి తొలగించాలని, తనిఖీల సమయంలో గడువు ముగిసిన విత్తన బ్యాగులు విక్రయిస్తున్నట్లు దొరికితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిరిగిన విత్తనాల బ్యాగులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించవద్దని కలెక్టర్ తెలిపారు. సబ్సిడీ ఉన్న విత్తనాలు అర్హులైన వారికి మాత్రమే విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాల స్టోరేజ్ వద్ద నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, విత్తనాల స్టోరేజి వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. లైసెన్స్ లేని డీలర్లు విత్తనాలు విక్రయించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విత్తన షాపు విక్రయదారులు రిజిస్టర్ మెయింటెన్ చేయాలని , వారి లైసెన్స్ రెన్యువల్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. విత్తన షాపులో అందుబాటులో ఉన్న విత్తనాల స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డ్ పై నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి జిల్లా స్థాయిలో పోలీసు, వ్యవసాయ , విత్తన ధ్రువీకరణ సంస్థల అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అనుమతించిన కంపెనీ విత్తనాలను ప్యాకెట్లలో మాత్రమే విక్రయించాలని, ఎలాంటి కల్తీకి పాల్పడటానికి అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పాస్ యంత్రాల ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు విత్తనాలను అమ్మాలని, క్షేత్ర స్థాయిలో అంతర్జాలం సమస్యలను పరిష్కరించి తప్పనిసరిగా ఈ పాస్ యంత్రాలు వినియోగించాలని డీలర్లకు కలెక్టర్ ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ఎరువులు విత్తనాల షాప్ ల పై జాయింట్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బీటి 3 ప్రత్తి రకాల విత్తనాలకు చట్ట బద్ధత లేదని దీని వలన పర్యావరణం, మానవాళి జీవన శైలికి హాని చేకూరుతుందని, కావున ఎవరైనా ఈ విత్తనాలను విక్రయిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల వళ్ళ పంట నష్టం గురించి రైతుల నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి ఏసిపి మాట్లాడుతూ, నాణ్యమైన పంటలను పండించడానికి డీలర్ల పాత్ర ఎంతో ముఖ్యమని , చట్టాలకు భయపడే కాదు రైతుల విషయం లో తప్పు చేస్తే మనస్సాక్షి కూడా హెచ్చరిస్తుందని అన్నారు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీతో పాటు మండల స్థాయిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయనున్నట్టు తెలియచేసారు. ఈ సమావేశంలో ఏసిపి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డి.ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల,డీలర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మై వేములవాడ ట్రస్ట్ సేవా దాతృత్వం

**నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం**

వేములవాడ, మే 17, (ప్రజాజ్యోతి): మై వేములవాడ ట్రస్ట్ మరో సారి సేవా దాతృత్వం చాటుకున్నారు. వేములవాడ మండలం మారుపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అవదూత గంగయ్యకు అగ్రహారం వద్ద ఆక్సిడెంటు జరిగి, కాలు, చేయి విరగడంతో పాటు లివర్ లో క్రాక్ వచ్చింది. ప్రస్తుతం కరీంనగర్ లోని శశికాంత్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. డాక్టర్లు ఆపరేషన్ చేయాలని, అపరేషనుకు సుమారు 3 నుండి 4 లక్షలు ఖర్చు అవుతాయని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన ట్రస్ట్ సభ్యులు దాతలు అందించిన విరాళాలు, ట్రస్ట్ ద్వారా మరికొంత కలుపుకుని 12,427 రూపాయలను శుక్రవారం హాస్పిటల్ వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయం అందించిన దాతలకు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. విరాళాలు అందించే దాతలు ట్రస్ట్ నెంబర్ 89855 88060 కు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్ మరియూ గుమ్మడి కుమార్ పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**పర్కాల తిరుపతి జ్ఞాపకార్థం**
**ముఖ్య అతిథులు జడ్పీటీసీ శ్రీరామ్ శ్యాం**



జమ్మికుంట,మే17 (ప్రజా జ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లోని స్పందన అనాథ ఆశ్రమంలో ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన పర్కాల తిరుపతి గత నాలుగు సంవత్సరాల క్రితం గుండెపోటు తో మరణించగా అతని జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మండల జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, సిరిసేడు మాజీ సర్పంచ్ రఫీఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. వీరి చేతుల మీదుగా అనాధ పిల్లలకి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మృతుని భార్య పర్కాల రేణుక, కుమారుడు సాయి కుమార్,అజయ్, సిరిసేడు మాజీ ఎంపిటిసి బీనవేని సదయ్య, సిరిసేడు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్,బొమ్మడి రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## ఆర్గానిక్ ప్రొడక్ట్ షాపును ప్రారంభించిన సుజిత్ రావు



మెట్ పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణం లో వేములకుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్ కుమారుడి ప్రొవేద ఆర్గానిక్ ప్రొడక్ట్స్ షాప్ ను శుక్రవారం టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్గానిక్ ప్రొడక్ట్ వాడడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు. దీంతోపాటు యోగ, వ్యాయామం చేసి ఆరోగ్యం పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైస్ మిల్లుల వద్ద జాప్యం లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి
- ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే – 17: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని వి.సి సమావేశ మందిరంలో యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,39,209 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని , 2,37,760 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని, 1,449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సెంటర్లలో బాలన్స్ ఉందని అధికారులు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు సిద్ధం చేయాలని, సరిపడా వాహనాలు అందుబాటులో లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోబడతాయని రవాణా బిల్లులు నిలిపివేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు , తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం



ముస్తాబాద్ మే 17(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు చేపట్టే వారికి హద్దు అదుపు లేకుండా పోయింది.వారి అక్రమ చేష్టలను మండల ప్రజలకు కళ్లకు కట్టేలా చూపిస్తున్నారు.ఇటీవల నిర్మాణమే ఇందుకు నిదర్శనం.మేజర్ గ్రామపంచాయతీ పక్కనే దుబ్బాక రోడ్డుకు ఆనుకొని ఓ నిర్మాణం జరుగుతుంది.ఈ నిర్మాణం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతుంది.కొన్ని నెలల క్రితం ఇంచార్జ్ ఈవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ఈ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇట్టి నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి ఈవో శ్రీనివాస్ కనుసనల్లోని ఈ ఇష్టానుసార అక్రమ కట్టడానికి పాల్పడుతున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు.వివిధ దినపత్రికల్లో ఈ నిర్మాణంపై వరుస కథనాలు వచ్చినప్పటికీ కూడా అట్టి నిర్మాణం ఆపకపోవడం,ఇంటి యజమానులపై,ప్రభుత్వ అధికారులపై పలు అనుమానాలు,విమర్శలు తలెత్తుతున్నాయి. ఇటీవలే ఈవో గా తిరిగి బాధ్యతలు చేపట్టిన రాజుకు ఎన్నిసార్లు ఈ కట్టడంపై ఫిర్యాదులు చేసినా కూడా మౌనం వహించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం పరుస్తున్నారు.ఏది ఏమైనా ముడుపులు అంది ఉంటే తప్ప అధికారులు ఇలా వ్యవహరించరని ప్రజలు కోడై కోస్తున్నారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే మండల కేంద్రంలో మరిన్ని అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తాయ ప్రధాన చౌరస్తాల వద్ద ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 17: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన తిప్పని వెంకటలక్ష్మి ఇటీవల ఉపాధి హామీ కూలి పనికి వెళ్లి మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట మాజీ ఎంపీటీసీలు పోచల సదానందం మొగిలి సదానందం శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డుపల్లి సాయి రామిడి తిరుపతిరెడ్డి ఉయ్యాల వైకుంఠం ఉయ్యాల రవి ఉయ్యాల పోశెట్టి తదితరులు ఉన్నారు

## సేవా దృక్పథం చాటుకున్న కౌన్సిలర్ కల్లూరి రాజు

**నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ**



సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణ పరిధిలోని వెంకంపెట్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పుల్లయ్యగారి స్వప్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, గోక లక్ష్మీ రాజాం, గడ్డం శంకర్, అడిగొప్పుల దేవదాస్, బింగి శ్రీధర్, లింగంపెల్లి దేవయ్య, జగిత్యాల మల్లేశం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సకాలంలో తూకం వేసి ధాన్యాన్ని తరలించాలి

**ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు ఉండకుండా చూడాలి**
**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**



జగిత్యాల ప్రతినిధి, మే 17 (ప్రజాజ్యోతి) : రైతులు పండించిన వరి ధాన్యాన్ని త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు పంపించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని జగిత్యాల రూరల్, మేడిపల్లి, మెట్ పల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ధాన్యం కేంద్రాలకు వచ్చిన వరి పంటను తొందరగా కాంటా వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. నిన్న వచ్చిన అకాల వర్షాల వలన పంట నష్టం గురించి తెలుసుకున్నారు. రెండు, మూడు రోజులలో పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలనీ, ఆయా కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ రికార్డులలో ఎంట్రీ నమోదు చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో వర్ష సూచన ఉన్నదున రైతులకు టర్పాలిన్ ఇవ్వాలని పంట నష్టం జరగకుండ చూడాలని సూచించారు. ఆయన వెంట డీటీసీఎస్ వర ప్రసాద్, ఉమాపతి, ఎఫ్ఐ శ్రీనివాస్ పలువురు అధికారులు ఉన్నారు.

# పారిశుధ్యం లోపించకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి దేవరావు**



మెట్ పల్లి ప్రతినిధి మే 17 ( ప్రజా జ్యోతి) : గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండి చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి దేవారావు అన్నారు. శుక్రవారం ఇబ్రహీం పట్నం మండలంలోని యమాపూర్ గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి శానిటేషన్ పై సమీక్ష నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామలలో మురికి కాలువల్లో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, బోరు బావులలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, గ్రామాల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేస్తూ పారిశుద్ధ్య నివారణ కోసం సిబ్బంది అప్రమత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య సిబ్బంది మలేరియా టైఫాయిడ్ బారిన ప్రజలు పడకుండా ఎప్పటికప్పుడు మందులు అందించాలన్నారు. మిషన్ భగీరథ పై అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీరు సక్రమంగా వచ్చేలా చూసుకోవాలని నీటి నిల్వ లేకుండా శుక్రవారం డ్రైడేను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృపాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు